# సూర్య

## కర్నూలు | నంద్యాల

మంగళవారం | 06 ఫిబ్రవరి 2024 | పేజీలు 8


# శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తా



కర్నూలు రేంజ్ డీఐజీగా బాధ్యతలు చేపడుతున్న దృశ్యం

### కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్.విజయరావు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్:**

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తానని కర్నూలు రేంజ్ డీఐజీ సిహెచ్.విజయరావు అన్నారు. సోమవారం నగరంలోని కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో నూతన డీఐజీగా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా గట్టి చర్యలు తీసకుంటామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో టీమ్‌వర్క్‌గా పనిచేస్తామన్నారు. పోలీసు యంత్రాగానికి మీడియా సహకారం అందించాలన్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ మిగతా 2లో

### ట్రిపుల్ఐటీ డీఎంకు

# మౌలిక సదుపాయాలు చేపట్టండి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:**

జగన్నాథట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డీఎంకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పనులు త్వర్తగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి.సృజనను ఆదేశించారు. సోమవారం విజయవాడ నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ ఐఐటీ, ఐఐఐటీడీఎం, ఏఐఎంఎస్‌ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటీడీఎం సంస్థకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మౌలిక సదుపాయాల పనులు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐఐఐటీడీఎం డైరెక్టర్ డివిఎల్ఎన్.సోమయాజులు, రిజిస్టర్ కె.గురుమూర్రిత, డీఆర్ఓ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

### తాడేపల్లి ప్యాలెస్‌లో..

# కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్

- మార్పులు చేర్పులపై చిగురిస్తున్న ఆశలు
- ఆదిమూలపుకు ఆదిలోనే హంస పాదమా...?



సీఎం జగన్మోహన్‌రెడ్డి



జరదొడ్డి సుధాకర్



ఆదిమూలపు సతీష్

**కోడుమూరు, మేజర్‌న్యూస్:**

కోడుమూరు వైసిపి ఇన్‌ఛార్జ్‌గా ఆదిమూలపు సతీష్‌ని పార్టీ అధిష్టానం ప్రకటించినప్పుడు ఇక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నిరసన జ్వాలలు భగ్గుమన్నాయి. పార్టీ స్థాపించినప్పటి నుండి వైయస్సార్ జెండాను భుజాన మోస్తున్న నాయకులను, కార్యకర్తలను కాదని పార్టీ అధిష్టానం ముక్కు మొహం తెలియని వ్యక్తిని, నియోజకవర్గంలోని ఏ గ్రామానికి ఏ రహదారి గుండా వెళ్లాలో తెలియని వ్యక్తిని తీసుకొచ్చి మాపై రుద్దితే ఎలాగని పార్టీ కార్యకర్తలు ఆందోళనలు జరిపారు. వైయస్ జగన్‌ను ఆరాధ్యదైవంగా, పార్టీని నమ్ముకొన్న నాయకులకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిమూలపు సతీష్ లాబీయింగ్ ద్వారా మిగతా 2లో

# కోసిగిని వదలని చిరుతలు

- గొర్రెలు, మేకలు, కోతులపై దాడులు
- పులుల సంచారం కోసిగి ప్రజలకు మామూలుగా మారింది



కోసిగి కొండపై చిరుత పులులు

**కోసిగి మేజర్ న్యూస్:**

ఎక్కడినుంచో వచ్చాయో.. తెలియదుగాని కోసిగిలోని తిమ్మప్పకొండను, కోసిగి గ్రామాన్ని వదిలివెళ్ళే ప్రసక్తేలేదంటూ.. ఈవిధంగా చిరుత పులులు ప్రతిరోజు కనిపిస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. రెండురోజుల క్రితం మేకలు, గొర్రెలపై దాడులుచేసి ప్రజలకు భయభ్రాంతులకు గురిచేశాయి. కోసిగి కొండపై మూడురోజులపాటు తిరుగుతూ కోతులపై దాడులు చేస్తూ హల్‌చల్ చేస్తూనే ఉన్నాయి. ప్రతిరోజు చిరుత పులులు గ్రామంలో కొండలపై కనిపిస్తూ ఉండడంతో ప్రజలకు మామూలే ప్రతిరోజు కనిపిస్తూనే ఉన్నాయి. వాటిని పట్టుకునేవారు లేకపోవడంవల్లే వాటిపని అవిచేస్తున్నాయంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే ఫారెస్ట్ అధికారులు మాత్రం సిసికెమెరాలు ఏర్పాటుచేసి మాపని అయిపోయిందంటూ ఇప్పటివరకు కనిపించుకుండా వెళ్ళిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### రాజధానికి చేరిన

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

# జిల్లా అధ్యక్ష ఎన్నిక

- రాష్ట్ర పరిశీలకులకు చుక్కెదురు
- సీల్డ్ కవరు అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికకు సమావేశం తిరస్కరణ
- అధ్యక్షుడిగా శంకర్‌రెడ్డి పేరును ఖరారు చేసిన జిల్లా కమిటీ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నిక వ్యవహారం రాజధానికి చేరింది. నంద్యాలలో ఆదివారం జిల్లా అధ్యక్ష మార్పుపై జరిగిన జిల్లా కమిటీ సమావేశం రసాభాసగా మారిన విషయం పాఠకులకు విధితమే. రాష్ట్ర కమిటీలో చోటు చేసుకున్న పరిణామాలతో జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల మార్పును రాష్ట్ర కమిటీ చేపట్టింది. ప్రస్తుతం నంద్యాల జిల్లా అధ్యక్షులుగా నరసింహులు, కార్యదర్శిగా నాగేంద్రప్ప ఉన్నారు. నరసింహులు నంద్యాల జిల్లా వైద్యశాఖలో పని చేస్తున్నారు. డిప్యూటేషన్‌పై కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో మరొకరిని అధ్యక్షునిగా నియమించేందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పరిశీలకులుగా నాగసాయి, నాయుడులు వచ్చారు. సీల్డ్ కవర్‌లో అధ్యక్ష, కార్యదర్శుల పేర్లను తీసుకొని వచ్చారు. ఆ పేర్లను ఆమోదించాలని కోరడంతో మిగతా 2లో

సూర్య

మంగళవారం | 06 ఫిబ్రవరి 2024

(మొదటిపేజీ తరువాయి)

ఇన్‌ఛార్జీగా నియమింపబడినంత మాత్రాన రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు సాధ్యం కాదని, ఓటమి తప్పదని విమర్శించారు. కుడా ఛైర్మన్ కోట్ల హర్షతో పాటుగా ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్, పరిగెల మురళీకృష్ణ, మల్లెపోగు మణిగాంది వర్గాల మద్దతులేనిదే పార్టీ అభ్యర్థి విజయం ఇక్కడ కష్టమని అధిష్టానం బావించినట్లుంది. దీంతో అధిష్టానం నియోజకవర్గంలో రీసర్వే జరిపిందని, ఇంటలిజన్స్ రిపోర్టు తెప్పించుకొని పరిశీలిస్తోందని రాజకీయవర్గాల బోగట్టా...

రాష్ట్రంలో సిట్టింగ్‌లని కాదని కొత్తవారికి అవకాశం ఇచ్చిన స్థానాల్లో మార్పులు చేర్పులు ఉంటాయని అధిష్టానం ప్రకటించడంతో ఇక్కడి ఆశావాహులల్లో ఆశలు చిగురించాయి. అధిష్టానం దశల వారీగా ఒక్కొక్క నాయకుడిని తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించుకొని చర్చలు జరిపిందని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్దన్‌రెడ్డి, పరిగెల మురళీకృష్ణ, ఎమ్మెల్యే జరదొడ్డి

### తాడేపల్లి ప్యాలెస్‌లో..

# కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్



సుధాకర్‌లతో ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. కోడుమూరు రాజకీయం తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ తిరుగుతోంది. సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడేకొద్దీ అధిష్ఠానం విడుదల చేస్తున్న లిస్టుల్లో కోడుమూరు అభ్యర్థి మార్పులు చేర్పులల్లో తమకి అవకాశం కల్పిసోతందని ఎవరికి వారు ఆశలుపెంచుకొన్నారు. అయితే నేడు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌కు సిఎంఓ నుండి పిలుపు వచ్చిందన్న విషయం వెలువడగానే ఇక్కడి వైసిపి శ్రేణుల్లో చర్చల సారాంశం ఏమిటనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఆదిమూలపు సతీష్‌కు ఆదిలోనే హంసపాదామా అని పలువురు వాపోతున్నారు. ఆదిమూలపును ఇన్‌ఛార్జీగా ప్రకటించగానే వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య ఆధ్వర్యంలో జరిగిన దైవసేవకుల ఆత్మీయ సమావేశంలో ఆర్‌ఆర్‌డి సంజీవరాజు, కోడుమూరు వైసిపి పార్టీలో నాయకులు లేరనేరకంగా అధిష్టానం ఇతర జిల్లాల వారికి టికెట్ కేటాయించడం సమంజసం కాదని, అలా చేస్తే ఇక్కడ పార్టీ ఓటమి పాలవుతోందని సూటిగా సుతిమెత్తంగానే కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో తెలిపారు. ఇటీవలె కోడుమూరులో ఏర్పాటు చేసిన సిద్ధం సభలో ఆదిమూలపు సతీష్ నేను లోకల్ అని బహిరంగంగా చెప్పుకొన్నప్పటికీ మీ స్థానికతపై క్లియారిటీ ఎవరికి తెలియదని పలువురు పెదవివిరుస్తున్నారు. నియోజకవర్గపు ఇన్‌ఛార్జీ ఆదిమూలపు సతీష్ ఒక వర్గానికే ప్రాధాన్యత ఇస్తున్నారని, పార్టీలో అందరినీ కలుపుకుని వెళ్లటం లేదని విమర్శలు ఉన్నాయి. ఇంతకీ తాడేపల్లి ప్యాలెస్‌లో అభ్యర్థుల మార్పులు చేర్పులా, విభేదాలు వీడి అందరూ ఏకమై ఆదిమూలపును గెలిపించుకురావాలని అధిష్టానం హుకుం జారీ చేసిందా తాడేపల్లి ప్యాలెస్ చర్చల సారాంశం ఏమిటో తేలేదాకా వేచి చూడాల్సిందే మరి.



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న దృశ్యం

# శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తా

(మొదటిపేజీ తరువాయి)

జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్, అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణరావు, సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్ డీఐజీని కలిసిన వారిలో ఉన్నారు.

# రాజీవ్‌గాంధీ పార్కును అభివృద్ధి చేయాలి



నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న రాజీవ్‌గాంధీ పార్కును అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు కోరారు. సోమవారం పార్కు ఎదుట కాలనీవాసులు నిరసన తెలిపారు. పార్కు అభివృద్ధికి నోచుకోకపోడంతో అపరిశుభ్రంగా మారిందన్నారు. దీంతో పార్కుకు వచ్చే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. తక్షణమే పార్కులో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఉచిత వివాహాలకు పేర్లు నమోదు చేసుకోండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఉచిత వివాహానికి పేర్లు నమోదు చేసుకోవాలని శ్రీ ఉమా సహిత రామేశ్వరి దేవస్థానం తెలిపింది. ఓర్వకల్లు మండల పరిధిలోని కనబడకల గ్రామంలో వెలసిన శ్రీఉమాసహిత బుగ్గ రామేశ్వర దేవస్థానంలో 10మంది పేదలకుఉచిత వివాహాలు మార్చి 30వతేదీన నిర్వస్తున్నట్లు తెలిపారు. మార్చి 20వతేదీలోపు దరఖాస్తులకు చేసుకోవాలన్నారు. వధువరులకు తాళి, మెట్టేలు, పట్టువస్త్రాలు, పూలదండలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వరుడు తరపున 20మంది, వధువు తరపున 20మంది మాత్రమే వివాహ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9110550937 నెంబరును సంప్రదించాలన్నారు.

# ఇంటర్ ఒకేషనల్ ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లాలోని 11 ఇంటర్ ఒకేషనల్ కళాశాలల్లో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయని స్పెషల్ అధికారి శంకర్‌నాయక్ తెలిపారు. ఇంటర్ విద్యాశాఖాధికారి సునీత పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11కళాశాలలో జరిగిన ఒకేషనల్ పరీక్షల్లో 539మంది విద్యార్థులకు గాను 508మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31మంది గైర్హాజరైనట్లు తెలిపారు. నంద్యాల, ఆత్మకూరు, వెలుగోడు, నొస్సం, కేజీబీవీ కళాశాలలో పరీక్షలు నిర్వహించినట్లు శంకర్‌నాయక్ చెప్పారు.

# దొర్నిపాడు తహశీల్దార్‌గా ఎస్.నాగరాజు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ :** దొర్నిపాడు మండల తహశీల్దార్‌గా ఎస్. నాగరాజు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా నుండి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన ఎం. జయప్రాసద్ అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన తహశీల్దార్‌కు వి.ఆర్.వొలు, కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఉంచిన బాధ్యతలను నెరవేరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.వొలు నాగేష్ , మురళీ, సావిత్రి, రేవనూరు రాధమ్మ, ప్రవీన్, సీనియర్ అసిస్టెంట్ మాధవి, జూనియర్ అసిస్టెంట్ చిన్న గోవిందు, కంప్యూటర్ ఆపరేటర్స్ రవి, సిద్దమ్మ పాల్గొన్నారు.

### రాజధానికి చేరిన

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

అందుకు జిల్లా కమిటీ వ్యతిరేకించింది. జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ నేను రాజీనామా చేయకుండానే మరొకరిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఇది ఆ ప్రజాస్వామ్యమన్నారు. సంఘం నియమ నిబంధనల మేరకు ఎన్నిక జరగాలన్నారు. అలా కాకుండా సీల్డ్ కవర్‌లో పేర్లు తెచ్చి ఎన్నుకోవాలని సభ్యులను మభ్యపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. అధ్యక్ష స్థానానికి పోటీ ఉందని, ఎగ్జిక్యూటివ్ సభ్యులందరి వ్యక్తిగతంగా అభిప్రాయాలు తెలియజేస్తే రాష్ట్రానికి పంపుతామన్నారు. ఇందుకు పరిశీలకుల నుంచి స్పందన లేదన్నారు. త మ వ్యతిరేకతను రాష్ట్ర కమిటీకి ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపడం జరిగిందన్నారు. కో ఆప్షన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులైన శివశంకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా బలపరిచి ఎన్నుకున్నామన్నారు. జిల్లాలో చోటు చేసుకున్న పరిణామాలను పరిశీలకులు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు తె లుస్తోంది. సంఘం బైలా ప్రకారం అధ్యక్ష ఎన్నిక జరగాలని జిల్లా కమిటీ తీర్మానిస్తూ తమ నిర్ణయాన్ని రాష్ట్ర కమిటీకి బలంగా వినిపించనుంది.

# విరుపాక్షి కోసం కదిలొచ్చిన నాయకులు

### ఘనంగా ఆహ్వానం పలికిన కార్యకర్తలు



**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** వైకాపా ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి సోమవారం మండల కేంద్రమైన దేవనకొండ సహకార సమితి ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కలిసికట్టుగా కదిలొచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విరుపాక్షిని ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రకటించిన తర్వాత మొదటి సారి దేవనకొండకు రావడంతో వైకాపా నాయకులు కార్యకర్తలు సైతం భారీగా చేరుకొని మేళతాలాల నడుమ పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ముందుగా బస్టాండ్ నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి,కార్యకర్తలకు అబివాదం చేశారు. అనంతరం మూగితాత దర్గాలో ప్రత్యేక పూజలు చేసుకుని ఫంక్షన్ హాల్‌కు చురుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బివై రామయ్య,జెఎసి జిల్లా అధ్యక్షులు సురేంధ్రరెడ్డి ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బివై రామయ్య,సురేంధ్ర రెడ్డి,విరుపాక్షి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికలకు మేము సిద్ధం అంటూ భహిరంగ సభల ద్వారా ప్రతిపక్ష నాయకులకు



సవాల్ విసురుతూ దూసుకుపోతు న్నాడని ఇందులో బాగంగానే మన రాయలసీమ జిల్లాలకు సంబందించి ఈ నెల 11వ తేదీన అనంతపురం జిల్లాలో సిద్ధం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి మనమంతా కలిసికట్టుగా ఉంటూ ఆలూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని మన సత్తా చాటాలన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికల్లో ఆలూరు అభ్యర్థి విరుపాక్షితో పాటు రాష్ట్రంలో వైకాపా గెలుపే ధ్యేయంగా పని చేయాలని ప్రతిపక్ష నాయకుల విమర్శలను తిప్పికొడుతూ వైకాపా గెలుపుతోనే వారికి సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం సిద్ధం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున,నాయకులు పాలకుర్తి హర్శవర్ధన్ రెడ్డి, హంపి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రేమనాథ్ రెడ్డి, నారాయణ రెడ్డి, నిజాల్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి. లుముంబా, తపాలా శ్రీనివాసులు నాయుడు, అరుణ్‌కుమార్, ప్రతాప్, గఫూర్, రాజారెడ్డి, మల్లి రెడ్డి, తలారి రంగన్న, పరమేశ్, రామప్ప, ఆనంద్, భద్రి, కేశన్న, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కబ్జాలు పట్టేది ఎవరికీ..?

★ మరో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు సిద్ధం..!!

★ అధికార పార్టీకి ఎన్నికల వేళ చెడ్డపేరు

**ఎమ్మిగనూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** దీపం ఉండగానే ఇళ్లు సర్దుకుందాం అనే నానుడికి అధికార పార్టీకి చెందిన కొందరు అక్రమార్కులు తెరలేపుకున్నారు.. నాగులదిన్నె పునరావాస కాలనీలో జరుగుతున్న అక్రమ దందాపై ఏ అధికారి నోరు మెదపడం లేదు. ఎన్నికల వేళ పార్టీకి చెడ్డపేరు తెచ్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. మొన్న రోడ్డు పక్కన ఒకరు.. నిన్నటికి నిన్న ఆర్యవైశ్యుల స్థలాలు కబ్జాకు పాల్పడ్డారు. ఈ రోజు ఇంకొకరు అదేదారిలో పయణిస్తున్నట్టు కనిపిస్తుంది. ఏకంగా రోడ్డు దగ్గర ప్రభుత్వం అవసరాల నిమిత్తం లేఅవుట్‌లో వదిలేసిన స్థలాలపై కన్నెసి మార్కింగ్‌ఇచ్చుకున్నారు. దీంతో ఆ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ఉందా. ఉంటే అక్కడ అధికారులు ఉన్నారా.. కనీసం మండలస్థాయి అధికారులు ఏమి చేస్తున్నారు. అంతుపట్టని వైనంగా మారుతుంది. ఒకరిని చూసి మరొకరు.. ఇలా స్థలాలు అన్నీ కాజేస్తూ పోతుంటే కట్టడాలకు ఎక్కడ అనుమతులు అందుతున్నాయో అయోమయంగా ఉంది. ఖాళీ జాగా కనిపిస్తే చాలు అది రోడ్డుబిట్టు అయ్యుంటే అంతే ఇక ఎలా మిగిలిస్తాం... అది నాదే.. ఇది నాదే అంటు ముందుకు పోవడం తమ వంతుగా పని పెట్టుకున్నారు.. అక్కడ ఆర్యవైశ్యులు అమ్మవారి శాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు.. అయితే అక్కడనే కబ్జాకు దిగితే ఎలా .. రేపు అధికార పార్టీకి ఓట్లు ఎలా అడగాలో అంతుపట్టని స్థితి నెలకుంటుంది. ఇక్కడ జరుగుతున్న ఆక్రమణలు ప్రజలు గమనిస్తున్నారు. అనే ధ్యాసలో కూడా వారు లేకపోవడం.. గ్రామ ప్రజాప్రతినిధులు రాజకీయ పెద్దలకు తెలుపకపోవడం రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి గడ్డు పరిస్థితులు తప్పేట్టు లేవు.

# ముస్లిం సోదరులకు మేము అన్యాయం చేయలేదు

**గొట్లూరు కుటుంబం ఎల్లప్పుడూ గంగుల వెంటే అఖిల ప్రియ నిరాధార ఆరోపణలు చేయడం తగదు**



మాట్లాడుతున్న కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నిరాహార ఆరోపణలు చేయడం తగదని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, మేము ఎప్పుడూ ముస్లింలకు అన్యాయం చేయలేదని గొట్లూరు కుటుంబం ఎల్లప్పుడూ గంగుల కుటుంబంతోనే కలిసి ఉంటుందని కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఎమ్మెల్యే గంగుల నానితో పాటు మాపై నిరాధార ఆరోపణలు చేసిందని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు.ముస్లిం సోదరులకు నేను అన్యాయం చేశానని, వారి పొలం విషయంలో ఎమ్మెల్యేకు చెప్పి న్యాయం చేయలేదని ఆమె ఆరోపించడం జరిగిందని, ముందుగా ఆ పొలాన్ని తాము కృష్ణవేణి అనే మహిళ వద్ద కొనడం జరిగిందన్నారు. అసలు ఆ పొలాన్ని ఆ మహిళకు మాజీమంత్రి ఎస్ వి సుబ్బారెడ్డి రాసి ఇచ్చారని పత్రాలను ఆయన విలేఖరుల కు చూపించారు. కృష్ణవేణి వద్ద మేము కొని రిజిస్టర్ చేయించుకున్నాక సదరు ముస్లిం మాకు కూడా ఆ పొలంలో వాటా ఉందని తన దగ్గరకు రావడం జరిగిందన్నారు. నేను మానవతా దృక్పథంతో ఆ ముస్లిం కుటుంబానికి న్యాయం చేస్తానని చెప్పి వారికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈవిషయం తెలియకుండామాజీ మంత్రి అఖిలప్రియ ముస్లింల పొలాలను తాను లాక్కున్నారని ఆరోపించారన్నారు. గొట్లూరు సుధాకర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లడం లేదని ఆమె అంటుందని మేము ఎప్పుడూ గంగుల కుటుంబం వెంటే ఉంటామని సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హుందాగా వ్యవహరించాలని, ఎమ్మెల్యే పై నిరాహార ఆరోపణలు చేసిందని స్పష్టమైన ఆధారాలు ఉంటే ఆమె మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. అబద్దాన్ని నిజంగా చెప్పి ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని, ఆమె మాటలు ప్రజలు విశ్వసించరన్నారు. మా ఎమ్మెల్యే గంగుల నాని ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన పద్మశాలియ కుటుంబంతో నీ అనుచరులు ఏఈ ఉద్యోగం ఇప్పిస్తామని 60 లక్షలు తీసుకొని వారికి అన్యాయం చేసింది నిజం కాదా అని సుధాకర్ రెడ్డి ఆరోపించారు. రుద్రవరం మండలంలోని లింగం దిన్నె వైసిపి నాయకులుఎర్రన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కుటుంబం మాకు ఎవరికీ అన్యాయం చేయలేదని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు తప్పనిసరి.. ఏడిఏ ఆంజనేయ



**పాములపాడు మేజర్ న్యూస్ :** రబీ సీజన్‌కు సంబంధించి రైతులు తమ పొలాల్లో పండించే పంటలను రైతు భరోసా కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని డివిజన్ వ్యవసాయ అధికారి ఆంజనేయ తెలిపారు. సోమవారం పాములపాడు మండలంలోని చెలిమిళ్ళ గ్రామ రైతులతో కలిసి ఆయన పొలాలను పరిశీలించారు. అనంతరం పంట నమోదు ప్రక్రియపై రైతు భరోసా కేంద్రాల అధికారులతో ఆరా తీశారు. అధికారులు పంట నమోదు సక్రమంగా చేశారా..లేదా..తప్పులు చేశారా..అనే అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదులో సమస్యలు ఉత్పన్నమైతే సత్వరమే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకు రావాలని రైతులకు సూచించారు. పంట నమోదు చేయించుకునే రైతులు ఆర్‌బికేల వద్దకు వెళ్లి ఆధార్, పొలం పాస్‌బుక్, మొబైల్ నంబర్, పంట వివరాలను సిబ్బందికి తెలియజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి పీహెచ్ఏ విజయ్, గ్రామ సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి రైతులు నారాయణరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, బాదర్ల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు



జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై రమణయ్య

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రాబోయే సావిత్రిగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. సోమవారం చాగలమర్రి మండల పరిధిలోని టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రమణయ్య ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించి వాహనాలను పంపించడం జరుగుతుంది రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వాహనాలలో నగదు, బంగారు ఇతర వస్తువులు తరలి వెళ్లకుండా చూస్తున్నామన్నారు అలాగే మండలంలోని సమస్యాత్మకంగా అత్యంత సమస్య ఆత్మకంగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఆ గ్రామాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ప్రజలు కూడా ఎవరిని ప్రలోభే పెట్టకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు చెక్ పోస్ట్ అధికారులు తదితరులు ఉన్నారు.

# కర్నాటక మద్యం పట్టివేత..నిందితులు అరెస్ట్



కర్నాటక మద్యాని స్వాధీనం చేసుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్‌పి ఉత్తర్వుల మేరకు సోమవారం అర్థరాత్రి డోన్ అర్బన్ పోలీసుస్టేషన్ ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో ఏపి39ఎఫ్‌సి2268 నెంబర్‌గల కారులో ముగ్గురు వ్యక్తులు ఉండగా, అనుమానంతో కారును తనిఖీ చేయడంతో కారులో కర్నాటకకు చెందిన 30 అట్ట బాక్సులలో ఉన్న మద్యం టెట్రాప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నిందితులు డోన్ పట్టణంలోని పాతపేటకు చెందిన మహబూబ్‌వలి, తారకరామనగర్‌కు చెందిన ఈడిగ శ్రీరాజ్, కొండపేటకు చెందిన ముక్కెం రవికుమార్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ. 1, 27,500లు ఉంటుందని, నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నూతన ఎంపీడీఓగా రఘునాథ్‌గుప్తా బాధ్యతలు స్వీకరణ



ఎంపీడీఓ రఘునాథ్‌గుప్తా

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కౌతాళం మండల నూతన ఎంపీడీఓగా సోమవారం రఘునాథ్‌గుప్తా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా అంతర్‌జిల్లాల ఎంపీడీఓల బదిలీల్లో భాగంగా తాను కౌతాళంకు వచ్చినట్లు చెప్పారు. కౌతాళంలో పనిచేస్తున్న ఎంపీడీఓ సుబ్బరాజు అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలానికి బదిలీ అయ్యారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న తనను కౌతాళంకు బదిలీ చేశారని చెప్పారు. అందరి సహకారంతో కౌతాళం మండల ప్రజలకు శక్తివంచన లేకుండా తన సేవలు అందిస్తానని చెప్పారు. నూతన ఎంపీడీఓకు ఉద్యోగులు స్వాగతం పలికారు.

## ఎమ్మిగనూరు పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.1/2021శ్రీ/ఏ1, తేదీ:05/02/2024.

**మున్సిపల్ మార్కెట్ల వేలం నోటీసు**

ఎమ్మిగనూరు మునిసిపల్ కౌన్సిల్ వారి మున్సిపల్ 1) రోజువారి మార్కెట్టు 2) వారపు మార్కెట్టు, 3)వారపు పశువుల మార్కెట్టు, 4) గొర్రెల మార్కెట్టు, 5) గొర్రెల కమేలా మరియు 6) మాంసపు మార్కెట్టు నందు తేదీ 01-04-2024 నుంచి 31-03-2025 అర్ధరాత్రి వరకు రుసుము వసూలు చేసుకొని హక్కుకు గాను బహిరంగ వేలం తేదీ:09-02-2024న ఉదయం 11.00గంటలకు మునిసిపల్ ఆఫీసు నందు కమీషనర్ గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గల వారు ఈ క్రింద తెలిపిన మార్కెట్ల ధరావత్తు మొత్తములను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి వేలం నందు పాల్గొనవలసినదిగా కోరడమైది.

| వ.నెం | అంశం | ధరవత్తుమొత్తం రూ.లలో |
|---|---|---|
| 1 | రోజువారి మార్కెట్టు | 13,77,000/- |
| 2 | వారపు మార్కెట్టు | 3,46,500/- |
| 3 | వారపు పశువుల మార్కెటు | 7,79,500/- |
| 4 | గొర్రెల మార్కెట్టు | 7,76,000/ - |
| 5 | గొర్రెల కమేలా | 63,500/- |
| 6 | మాంసపు మార్కెటు | 66,000/- |

ఇతర వివరములకు రెవెన్యూ విభాగము నందు ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

కమీషనర్,
ఎమ్మిగనూరు పురపాలక సంఘం

# బి.సి.హాస్టల్ లో విద్యాధికారుల తనిఖీలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం మండల విద్యాశాఖాధికారులు సువర్ణ సునీలియం. రామ్మూర్తి. తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా విద్యార్థులు హాజరు.వంటగది స్టోర్ స్టాక్‌రూమ్. గదులను వారు పరిశీలించారు. విద్యార్థుల విద్యాప్రమాణాలను విద్యార్థులను అడిగితెలుసు కున్నారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సంబంధిత వార్డెన్ వెంకట సుబ్బయ్యను ఆదేశించారు.



# మిద్దెపై నుంచి పడి వ్యక్తి మృతి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో నివాసముంటున్న ఎక్బాల్ (38) మిద్దెపై నుంచి పడి మృతిచెందాడు. వన్‌టౌన్‌లో నివాసముంటున్న ఎక్బాల్ జోహరాపురంలోని తప్పెటవీధిలో నిర్మాణంలో ఉన్న ఓ మిద్దెపై నుంచి ప్రమాదవశాత్తు ఆదివారం కిందపడ్డాడు. తీవ్ర గాయాలకు గురైన ఎక్బాల్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతిచెందాడు. మృతుని భార్య పర్వీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కల్లుకుంట కొండల్లో నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు

**400లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.. 25 లీటర్ల నాటుసారా స్వాధీనం..ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని కల్లుకుంట గ్రామానికి సమీపంలో ఉన్న కొండల్లో నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారం అందుకున్న పెద్దకడుబూరు ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సోమవారం నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని ఎస్ ఐ మహేష్ కుమార్ విలేకరులకు చెప్పారు.ఈదాడుల్లో సుమారుగా 400లీటర్ల బెల్లం ఊటను ధ్వంసంచేయడం జరిగిందని అందులోనూ 25 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. నాటుసారా తయారు చేసే ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని పరారీలో ఉన్న వ్యక్తులను త్వరలో అరెస్ట్ చేస్తామని ఆయన చెప్పారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞా పరీక్ష

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో 10వతరగతి విద్యార్థులు ప్రజ్ఞా పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయిఉదయ్ తెలిపారు. సోమవారం నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలను యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, నవీన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల ఒత్తిడి వదిలి ప్రశాంతంగా రాయాలన్నారు. అప్పుడే విజయం మీకు సొంతం అవుతుందన్నారు.ఎస్ఎఫ్ఐ నాయకులు అబ్బు, ఆర్యన్, మల్లేష్, యోగి, అమీర్, యువరాజ్, కార్యకర్తలు హేమంత్, గ్రీష్మంత్, ఆదిత్య, గిరి పాల్గొన్నారు.

## ఆసుపత్రి సమస్యలు తీర్చేందుకే సర్వేలు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను తీర్చేందుకు ఆరోగ్యశాఖ ఎన్క్యూ ఎఎస్ టీమ్ను తయారు చేసిందని ఆ కమిటీ సభ్యులు కృష్ణప్రసాద్, గణేష్పరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వఆసుపత్రిని తనిఖీ చేశారు.రికార్డులనుపరిశీలించారు. లేబర్రూమ్, ల్యాబ్లీ, ఓపి రూమ్లను పరిశీలించి వాటి పరిస్థితులను తెలుసుకొని నివేదిక తయారు చేశారు. ఎన్క్యూఎఎస్ టీమ్ ఢిల్లీ వైద్య బృందం ఆధ్వర్యంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.ఒకరు తమిళ నాడు, మరోకరు తెలంగాణ రాష్ట్రాలనుంచి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు రంగా రవళి సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ కార్యకర్త మృతి

**భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బీవీ**



టీడీపీ జెండాను కప్పి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన 4వ వార్డుకు టీడీపీ సీనియర్ కార్యకర్త వీరస్వామి సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి వీరస్వామి భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ.. వీరస్వామి మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని, ఆయన కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరస్వామి అంత్యక్రియలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. బీవీ వెంట టీడీపీ కౌన్సిలర్ రాందాస్ గౌడ్, రంగస్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

సూర్య

మంగళవారం 06 ఫిబ్రవరి 2024

# టీడీపీతోనే బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సాధ్యం.. మాజీ ఎమ్మెల్యే బీవీ


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్:** టీడీపీ పార్టీతోనే బీసీ, ఎస్టీ, ఎస్టీల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో బాబు ష్యూరిటీ..భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కూడలిలో ఎన్టీఆర్, బీవీమోహన్‌రెడ్డి చిత్రపటాలు పెట్టి పార్టీ జెండాను ఎగుర వేశారు. గ్రామంలోని పలు వీదుల్లో పర్యటించారు ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి పెద్దమరివీడులో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. రాత్రి అక్కడే భస చేసారు.ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధాన్ని తలపిస్తాయని అందులో ధర్మం టీడీపీ పక్షం ఉంటుందని టీడీపీదే జయం అని బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గ్రామ ప్రధాన కూడళ్లలో ప్రజల నుద్దేశించి బీవీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రం సీఎం జగన్కు, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు బాగా గర్తుకు వస్తారని ఎన్నికలు అయిపోయిన తరువాత వారిని పలకరించే పాపాన కూడా పోరని ఆయన మండిపడ్డారు. టీడీపీ పాలనలోనే బీసీ,ఎస్సీ,ఎస్టీలు రాజకీయంగా,సామాజికంగా, ఆర్ధికంగా అభివృద్ధి చెందారని అన్నారు. రాష్ట్రంలో పాలన ఉన్నదా లేదా అనే విధంగా తయారైందని అభివృద్ధి మచ్చుకైన కనిపించడం.లేదన్నారు. గ్రామాల్లో రాత్రి అంధకారం రాజ్యమేలుతుందని ఆయన అన్నారు. కరెంట్ బిల్లు మాత్రం వేల రుపాలయలు వస్తున్నాయని దీంతో ప్రజలు బిల్లులు కట్టలేక అప్పుల పాలు కావాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు ఇంతవరకు ఏ లాంటి మేలు చేయలేదని వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిందన్నారు. ఇక వైసీపీ ని సాగనప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తావ ఉన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 18 ఏళ్లు దాటిని మహిళలకు నెలకు రూ. 1500, నిరుద్యోగులకు నెలకు రూ.3000 ప్రతి గ్రామానికి తాగునీరు, రోడ్ల సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ మండల కన్వీనర్ నజీర్సాహెబ్, తిరుపతయ్యానాయుడు,రమేశ్ నాయుడు, రంగస్వామినాయుడు, నాగరాజు,రాంపురం రఫీక్, సూరహమ్మద్,అడ్వకేట్‌చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు, పెద్దమరివీడు అబ్దుల్లా,రామాంజనేయులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేదిక్ మాథ్స్ పోటీలలో శ్రీశాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ



**నంద్యాలటౌన్,మేజర్‌న్యూస్:**కర్నూల్ నగరంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి వేదిక్ మాథ్స్ పోటీలలో నంద్యా ల శ్రీశాంతినికేతన్ విద్యాసంస్థలకు చెం దిన విద్యార్థులు అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి, ద్వితీయ బహుమ తులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బహుమతులుసాధించిన తొమ్మిదవ తరగతి విద్యార్థులైన జె .ఈశ్వర్ ,ఆర్ .ఆదిత్య లకు శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వేద గణితాన్ని ఉపయోగించడం ద్వారా విద్యా ర్థులలో జ్ఞాపకశక్తి , ఏకాగ్రత మరియు సృజనాత్మక శక్తి అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు తక్కువ వ్యవధిలో ఎన్నో సమస్యలను వేగవంతంగా పరిష్కరించగలరని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అతి ఉత్తమ శిక్షణ నిచ్చిన అధ్యాపకులను అభినందించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోనెగండ్ల నూతన సీఐగా రామకృష్ణయ్య బాధ్యతలు స్వీకరణ


నూతన సీఐ గా రామకృష్ణయ్య

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్:**

గోనెగండ్ల పోలీసుస్టేషన్‌కు నూతన సీఐగా రామకృష్ణయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల గోనెగండ్ల పోలీస్ స్టేషన్ను పోలీసు ఉన్నతా ధికార ణలు అప్ గ్రేడ్ చేసి సీఐను నియమించారు. అందులో బాగంగా కర్నూలులో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణయ్య పదోన్నతి పొంది గోనెగండ్లకు సీఐ వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాలలో వెలుగులు

**డోన్ నియోజకవర్గం టిడిపి యువనేత ధర్మారం మన్నె భరత్‌రెడ్డి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల జీవితాలలో వెలుగులు ఖాయమని డోన్ నియోజకవర్గం టిడిపి యువనేత ధర్మారం మన్నె భరత్‌రెడ్డి అన్నారు. బాబుష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం పట్టణ అధ్యక్షుడు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన పట్టణంలోని 23వ వార్డు నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ధర్మారం మన్నె భరత్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు పట్టణ టిడిపి బీసిసెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, మాబు హుస్సేన్, వసీం, ఎస్సిసెల్ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, ఎల్ఐసి శ్రీరాములు, అజీజ్‌అహ్మద్, ఉడుములపాడు టివి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాగేంద్ర, దర్మారం హరిరెడ్డి, ఐటిడిపి పీరా, తెలుగుయువత నాయకులు కేబుల్ కిరణ్, బోయ వీరాంజి, మురళీ, గంధం చరణ్, చనుగొండ్ల కాశీ, సీసంగుంతల బబ్లుయాదవ్, పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ధర్మారం మన్నె భరత్‌రెడ్డి, టిడిపి నాయకులు

# అంతర్‌జిల్లా బ్యాడ్‌మింటన్ పోటీల్లో శ్రీసుధస్కూల్ విద్యార్థి ప్రతిభ

**డోన్, మేజర్‌న్యూస్‌:** ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా అంతర్‌జిల్లా బ్యాడ్‌మింటన్ పోటీల్లో జనవరి 31వ తేది నంద్యాలలోని నెరవాటి ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో నంద్యాల, బనగానపల్లె, నందికొట్కూరు, ఆళ్ళగడ్డలకు చెందిన వివిధ క్రీడాకారులు పాల్గొనగా, నంద్యాల జిల్లా, డోన్ పట్టణానికి చెందిన శ్రీసుధ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బి.మేఘనప్రియ తృతీయస్థానం కైవసం చేసుకొని రూ.10వేలు నగుదును సాధించింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పాఠశాల నందు విద్యార్థినీ బి.మేఘనప్రియను పాఠశాల యాజమాన్యం, సుధాకర్‌గుప్తా, పాఠశాల ప్రధాన అద్యాపకురాలు ఫర్‌జాన్ కాతూన్, సోషల్ టీచర్ సలామ్‌ఖాన్‌లు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని వారు ఆకాంక్షించారు.


విద్యార్థినీని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

# సరైన వ్యక్తిని ఎన్నుకోవాల్సిన బాధ్యత యువతదే: టీజీ భరత్


టీడీపీలో చేరుతున్న యువకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** సరైన నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని మౌర్య ఇన్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు టీజీ భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ఓట్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. డిగ్రీలు, పీజీలు, బీటెక్‌లు చదివిన యువకులు వాలంటీర్లుగా పనిచేయాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో వచ్చిందన్నారు. తాను గెలిచిన తర్వాత కర్నూలులో పరిశ్రమలు పెట్టి యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటు సెక్రటరీ రాజేష్, నగర మహిళా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ లలితమ్మ, ఎజాస్ పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు తహసీల్దార్‌గా శేష రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండల నూతన తహసీల్దార్‌గా పి. శేష రెడ్డి సోమవారం భాద్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా ఉరువకొండ మండలం నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న తహసీల్దార్ ఆంజనేయులు తాడిపత్రికి బదిలీ అయ్యారు. ముందుగా తహసీల్దార్ శేషరెడ్డి ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను కలిసి ఇక్కడకు వచ్చారు.ఈ సందర్భంగా కొత్త తహసీల్దార్‌కు ఎన్నికల డిప్యుటీ తహసీల్దార్ గురురాజా రావు, రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు.


తహసీల్దార్ శేష రెడ్డి

# వైసీపీ నేతల మాయమాటలు నమ్మవద్దు: టీజీ భరత్


టీడీపీలో చేరిన మహిళలు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైసీపీ నేతలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని టీడీపీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలో ని 48వవార్డు రోజా వీధిలో టీడీపీ నేత దేవా ఆధ్వర్యంలో టీజీ భరత్ సమ క్షంలో పెద్ద ఎత్తున మహిళలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాఉ. వారికి పార్టీ కండువాలు కప్పి వారిని టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భర త్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజల ఆదాయం ఏ మాత్రం పెరగలేదన్నారు. ఈ ఐదేళ్లలో వైసీపీ పాలనను చూసి విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. తనను గెలిపిస్తే కర్నూలులో ఉన్న ప్రతి ఒక్కరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, సీని యర్ నేతలు మన్సూర్‌అలీఖాన్, టీడీపీ మహిళా అధ్యక్షురాలు మారుతిశర్మ, సౌభా గ్యమ్మ, నాయకులు శ్యామ్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# ఆల్‌బెండర్‌జోల్ మాత్రలు పంపిణీ

**బనగానపల్లెమేజర్, న్యూస్‌:** బనగానపల్లె మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ నిర్వహించారు. సోమవారంనాడు బనగానపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవొ శివరామయ్య ఆధ్వర్యంలో ఎం.ఈ.వొ స్వరూప, డాక్టర్ శివశంకరుడు, ఆల్‌బెండోజోల్ మాత్రలను ప్రభుత్వ పాఠశాలలకు అంగన్‌వాడి సెంటర్లకు అందజేశారు. పాఠశాలల్లో మరియు అంగన్‌వాడి సెంటర్లలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఈ మాత్రలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆల్‌బెండజోల్ మాత్రలు సంవత్సరం నుండి 2సంవత్సరాల పిల్లలకు అర్ధమాత్ర మరియు 3సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు ఒక మాత్ర భోజన అనంతరం నమిలి మింగి నీరు తీసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ శివశంకరుడు, ఎంఈవొ స్వరూప, ఎంపీహెచ్‌ఈవొ ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


మాత్రల పంపిణీ చేస్తున్న దృశ్యం

# గోనెగండ్ల తహసీల్దార్‌గా పార్వతి


గోనెగండ్ల తహసీల్దార్ పార్వతి

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్:**

గోనెగండ్ల మండల నూతన తహసీల్దార్‌గా పార్వతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె చిత్తూరు జిల్లా కుప్పం నుంచి గోనెగండ్లకు బదిలీ అయ్యారు. ఇక్కడ తహసీల్దార్గా పనిచేసిన వేణుగోపాల్ సత్యసాయి జిల్లాకు బదిలీ పై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన పార్వతి గ్రామాలలోని భూసమస్యలను పరిష్కరించేందుకు తమ కృషి చేస్తామని అన్నారు.

# టిడిపి నాయకులను పరామర్శించిన కాకరవాడ

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** కార్యకర్తలకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి కాకరవాడ కాకరవాడ చిన్న వెంకటస్వామి అన్నారు. పాములపాడు మండల పరిధిలోని ఎర్రగుడూరు గ్రామ సర్పంచ్ మంగమ్మ భాయ్ భర్త హనుమంతు నాయక్ ను వేంపెంట గ్రామంలో సీనియర్ నాయకులు గాండ్ల కృష్ణుడును ప్రమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని అలాగే పార్టీ ఎల్లప్పుడు నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మధు కృష్ణ ,లింగేశ్వర్ గౌడ్ ,ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు



దరఖాస్తు చేస్తున్న ఖాసీం వలి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 2024 సాధారణ ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిత్వం కోసం ఎమ్మిగనూరుకు చెందిన ఓబీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ ఖాసీం వలి దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం అధికారికి దరఖాస్తు ఫారాన్ని ఓబిసి రాష్ట్ర చైర్మన్ ముళ్ళ వెంకట్రావు ఆధ్వర్యంలో అందించడం జరిగిందని ఖాసీం వలి విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఖాసీం వలి మాట్లాడుతూ.. వైయస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందని, పూర్వవైభవం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రజలు, యువత విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హెూదా సాధ్యమని తెలిపారు.

## ప్యాపిలి తహశీల్దార్‌గా కె.ప్రతాప్‌రెడ్డి బాధ్యతలు


బాధ్యతలు చేపట్టిన కె.ప్రతాప్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం బదిలీలలో భాగంగా ప్యాపిలి మండల నూతన తహశీల్దార్‌గా కె.ప్రతాప్‌రెడ్డి బాధ్యతలను సోమవారం చేపట్టారు. ఈయన అనంతపురం జిల్లా, గుంతకల్లు నుండి బదిలీపై వచ్చారు. గతంలో ప్యాపిలి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్‌వర్మ కడప జిల్లా, పెండ్లిమర్రికి బదిలీ అయ్యారు.

## తహశీల్దార్‌గా హసినా సుల్తానా బాధ్యతలు


తహశీల్దార్ హసినా

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని తహశీల్దార్‌గా సోమవారం హసినా సుల్తానా బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల్లోభాగంగా, సత్య సాయి జిల్లా హిందూపురం తహశీల్దార్‌గా విధులు నిర్వ హిస్తున్న హసినా సుల్తానా బదిలీల్లోభాగంగా ఆదోని తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆదోని తహశీల్దార్‌గా విధులు చేపట్టిన వెంకట లక్ష్మిఎన్నికల బదిలీల్లోభాగంగా, మైదకూరు నియోజకవర్గం ఖాజీపేట తహశీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అందరిని కలుపుకొని సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తామన్నారు.

## హొళగుంద తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్‌రాజ్


ఎ.ఎం.ప్రసాద్‌రాజ్

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండల తహశీల్దార్‌గా ఎ.ఎం.ప్రసాద్‌రాజ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మండల తహశీల్దార్‌గా పని చేసిన హుసేన్‌సాబ్ తిరుపతి జిల్లాకు బదిలీపై వెళ్ళారు. ఎ.ఎం.ప్రసాద్‌రాజ్ వెల్దుర్తి డీటీగా పని చేస్తు పదోన్నతిపై తహశీల్దార్‌గా హొళగుందకు వచ్చారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంతో ఆయన మండలంలో విధులు నిర్వహిస్తారు. ఆయనను కార్యాలయ సిబ్బంది విఆర్ఒలు స్వాగతించారు.

## బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్


నూతన తహసీల్దార్ అలెగ్జాండర్

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కౌతాళం మండల నూతన తహసీల్దార్‌గా అలెగ్జాండర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లా తాడిపత్రి డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న ఈయన ఎన్నికల దృష్ట్యా బదిలీపై ఇచ్చారు. ముందుగా ఆయన ఆదోనికి వెళ్లి ఆదోని సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కౌతాళంకు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబటులో ఉంటానని చెప్పారు. అనంతరం 11 పోలింగ్ స్టేషన్‌లను సందర్శించారు.

## కొలిమిగుండ్ల తహశీల్దార్‌గా సునీతా బాయ్


బాధ్యతలు చేపట్టిన సునీతా బాయ్

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** కొలిమిగుండ్ల మండల తహశీల్దార్‌గా సునీతా బాయ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పామిడి నుండి కొలిమిగుండ్లకు ఆమె ఇక్కడికి బదిలీపై వచ్చారు. నూతన తహశీల్దార్‌కు వి.ఆర్.వొలు, కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా బాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఉంచిన బాధ్యతలను నెరవేరుస్తానని ఆమె అన్నారు.

## ఓర్వకల్లు తహశీల్దార్‌గా నటరాజు


తహసీల్దార్ నటరాజు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు తహసీల్దార్‌గా నటరాజ్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా ఓర్వకల్లు తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో అనంతపురం జిల్లా కదిరి ఉంచి నటరాజ్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని తెలిపారు. తహసీల్దార్‌కు వీఆర్‌వోలు శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు


టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** కొలిమిగుండ్లకు చెందిన ఉలవల రామలక్ష్మయ్య, ఉలవల బాలన్న, వెంకట రాములు, దేవర కోండ వన్నూరప్ప, తలారి కంభగిరి,తలారి సూర్యనారాయణ,తలారి నాగార్జున మరియు, మరియు 5వ వార్డ్ మెంబర్ మాధవి ఆమె భర్త సూర్యుడు మరో 50 కుటుంబాలు చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకలకు ఆకర్షతులై, తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వైసీపీ ని వీడి టీడీపీలో చేరారు .వారికి బనగా నపల్లె మాజీ శాసనభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారికి ఏ కష్టం వచ్చిన ఆదుకొంటానని, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.

## పార్టీ అభివృద్ధి కోసమా.. పెత్తనం కోసం పోరాటమా..

**– మాకు భరోసా ఏదంటూ, వైసీపీ నాయకుల జిల్లా అధ్యక్షుడి వద్ద ఆవేదన**



సమావేశంలో మాట్లాడుతున్న విరుపాక్షి

**ఆస్పరి,మేజర్ న్యూస్ :** దీపం ఉన్నప్పుడే ఇంటిని చక్క దిద్దుకున్న చందంగా మారింది. వైసీపీ వర్గీయుల్లో పార్టీ అభివృద్ధి కోసం కాకుండా తమ సొంత పెత్తనం కోసం పోరాటం చేసేవిధంగా వ్యవహరిస్తున్నట్లు నాయకుల వ్యవహార శైలి కనబడుతోంది. గతంలో ఉన్న నాయకులు కొంతమందికే మండలంలో పెత్తనం కట్టి తమను విస్మరించారని తమకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని ఆక్రోశం, ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ఆక్రోశం ఆవేదన చూసి పార్టీ కోసం కాదేమోనని సొంత పెత్తనం కోసమేనని పలువురు గుసగుసలాడారు. సోమవారం ఆస్పరి మండల వైసీపీ కార్యకర్తల సమావేశం రామతీర్థం దేవాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆలూరు నియోజకవర్గ సమన్వయ కర్త విరుపాక్షి, జిల్లా అధ్యక్షుడు బి.వై రామయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, కొంతమంది ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు వైసీపీ కార్యకర్తలు మమ్ముల్ని ఎవరు గుర్తించలేదని, మండలంలో కొంతమంది పెత్తనం నడిచిందని, మిగిలిన వారిని డమ్మి చేసి మమ్ముల్ని ఏమాత్రం వాడుకొని వదిలేశారని, గతంలో మాదిరిగా త మను వాడుకొని వదిలేస్తారా మాకు భరోసా ఏమని మిమ్ముల్ని నమ్మ వచ్చా అని ఆయన వద్ద గోడు విన్నవించారు. మీరు ఒకరిద్దరి చేతుల్లోనే పెత్తనం చెలాయిస్తే మిగిలిన వారు నలిగిపోతామని, అలాంటివి తావు లేకుండా మీరందరికి కలుపుకొని పోతారని మాకు నమ్మకం ఏమిటని కార్యకర్తలు విరుపాక్షిని ప్రశ్నించారు. ఒకానోక దశలో వారు పడే ఆవేశం, ఆవేదనను చూసి ప్రక్కనున్న కార్యకర్తలు ఘర్షణ జరుతుందేమోన నిఆందోళన చెందారు. అనంతరం వారు మాట్లాడుతూ, మాట్లాడుతూ, కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కృషి చేయాలన్నారు.కార్యకర్తలకు అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జెడ్పిటీసీ దొరబాబు, మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, ప్రకాష్, వెంకటేష్, మహానంది, వీరభద్రి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమం కాదు సంక్షోభం ఏర్పడింది – మాజీ ఎమ్మెల్యే బీసీ


కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** వైకాపా పాలనలో రాష్ట్రంలో సంక్షేమం కాదు సంక్షోభం ఏర్పడిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారంనాడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పలుకూరు గ్రామంలో రెండవ రోజు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పూర్తిగా భ్రష్టు పట్టిందని సైకో జగన్ వల్ల రాష్ట్రంలో ఆదాయం పెరగలేదు , ఉద్యోగ కల్పన జరగలేదని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్రాంతి కానుక, రంజాఆన్ తోఫా, క్రిస్మస్ కానుకలను ఇవ్వకుండా పేద ప్రజల పండుగ సంతోషాన్ని దూరం చేసిన అసమర్ధ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్నారు. మద్యం నిషేధించకపోగా ప్రభుత్వమే మద్యాన్ని అమ్మడం దురష్టకరమని అన్నారు. మద్యం నిషేదం చేశాకే ఓటు అడుగుతానని ప్రగల్బాలు పలికిన జగన్ ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓటు అడుగుతున్నారన్నారు. వైసీపీ హయాంలో ఆర్టీసీ చార్జీలు పెంచగా కరెంటు చార్జీలు ఏకంగా తొమ్మిదిసార్లు వివిధ పేర్లు పెట్టి పెంచిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. పంట కాల్వల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు కారుతున్నాయని ఉపాధి కోసం రైతులు బయట ఊర్లకు వెళ్లి బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బడుగు బలహీన వర్గాలు వైసీపీ నేతల వేధింపులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సొంత చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ఆయన విమర్శించారు. సంపద సృష్టించే మార్గం చూపకుండా వినశనాలే పరమావధిగా పెట్టుకొని జగన్ పాలన సాగిస్తున్నారని అన్నారు. జరుగుతున్న పరిణామాలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తీసుకొస్తున్నా సూపర్‌సిక్స్ పథకాలకు మంచి ఆదరణ ఉందని వచ్చే ఎన్నికల్లో సైకో జగన్‌ను ఓడించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలుకూరు టీడీపీ నాయకులు అంబాల రామకృష్ణా రెడ్డి, పలుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రస్తుత ప్రభుత్వంలో బడుగులకు జరిగిన మేలు శూన్యం- నాగేశ్వరరావు యాదవ్


బీసీల ఐక్యమత్యాన్ని చాటుతున్న నాయకులు

**అవుకుమేజర్,న్యూస్‌:** ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు ఏమాత్రము సాయం అందకపోగా వారిని అణగదొక్కారని వారికి సంబంధించిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేయడం ద్వార వారిని ఎన్నో రకాలుగా బాధపెట్టారని ప్యాపిలి మాజీ జెడ్పిటీసీ సభ్యుడు నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. ఆయన అద్యక్షతన అవుకు గ్రామంలో మండపం వీధిలో సోమవారం జయహో బీసీ కార్యక్రమాన్ని మాజీ శాసన సభ్యుడు బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన శాసన సభ్యులకుగాని , పార్లమెంటు సభ్యులకు గానీ ముఖ్యమంత్రి ఏ మాత్రమే విలువనివ్వడం లేదని వారిని కేవలం ఉత్స విగ్రహాలుగానే పరిగణిస్తున్నారని వారికి ఎన్నో అవమానాలు జరిగినా కూడా ఎవ్వరూ పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. బీసీలలోని వివిధ కులాల కోసం ఆర్భాటంగా ఏర్పాటు చేసిన 56కార్పోరేషన్‌లకు నిధులు , విధులు ఏమీ లేకుండా కేవలం నామమాత్రంగానే వాటిని ఏర్పాటు చేశారని ఇందుకు సంబంధించిన ఛైర్మెన్‌లకు కార్యాలయాలు గానీ, అధికారాలు గానీ ఏమీ లేకుండా వారిని నిమిత్తమాత్రులుగా ఉంచారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ మేల్కోని తెలుగుదేశం పార్టీని బలపర్చడం ద్వార భవిష్యత్తులో బాగుపడాలని కోరారు. నియోజకవర్గంలో బడుగుల అభివృద్ధికి మాజీ శాసన సభ్యుడు బీసీ జనార్ధన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఐ.వి పక్కీ రారెడ్డి,యువ నాయకుడు కాత్రెడ్డి మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గడ్డం రామకృష్ణా రెడ్డి, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు మల్లికార్జున, బంజారా సంఘం నాయకుడు వెంకటరమణా నాయక్, దంతెల రమణ, దూదేకుల తిక్కన్న, వెంకటేష్ నాయక్, తిరుమల నాయక్ పలు సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కల్లూరు తహశీల్దార్‌గా మునువేలు



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల తహసీల్దార్‌గా సి.మునువేలు సోమవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా తహసీల్దార్ల బదిలీలు జరిగాయి. ఈ బదిల్లీ భాగంగా కల్లూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న రమేష్‌బాబు కడప జిల్లా పులివెందులకు బదిలీపై వెళ్లారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి కర్నూలు జిల్లా కల్లూరు మండల తహసీల్దార్‌గా సి.మునువేలు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## ఈరన్నస్వామి వారికి వెండి గట్లు విరాళం



వెండి గట్లను అందజేస్తున్న భక్తులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో ఆదోనికి చెందిన భక్తులు యం.కృష్ణ సన్నాఫ్ లక్ష్మన్న సోమవారం 3 కేజీల 240 గ్రాముల వెండి గట్లను విరాళంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆలయానికి వెండి గట్లను అందజేయాలని మొక్కుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే అందజేసినట్లు చెప్పారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. దేవస్థాన సిబ్బంది వారికి స్వామివారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## వైఎస్ఆర్ ఆసరా పొదుపు మహిళలకు వరం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ ఆసరా పోదుపు మహిళలకు వరం అని వైసీపీ నాయకులు అన్నారు.సోమవారం నాలుగో విడుత కింద వైఎస్ఆర్ ఆసరాపై స్రీ శక్తి మహిళా సమైఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.మండలంలోని 199 పోదుపు సంఘాలకు 2017 మంది సభ్యులకు రూ.65 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిన చెక్కు నమూనాను పోదుపు మహిళలకు అందించారు త్వరలో డబ్బులు గ్రూఫ్ అకౌంట్ జమ అవుతాయని వెలుగు ఏసి నవీన్ తెలిపారు.ఈ సమావేశంలో వైసీపీ నాయకులు శేషప్ప,ఈసా,హనుమప్ప,ఎంపిటిసి మల్లికార్జున,వెలుగు ఇన్‌చార్జీ ఏపిఎం హనుమంతు,సీసీలు ఓబులేసు,సిబ్బంది,పోదుపు మహిళలు పాల్గొన్నారు.



చెక్కు నమూనాను అందిస్తున్న దృశ్యం

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** నిబంధనలు అమలు చేయని పెట్రోలు బంకుల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీధర్, మండల కార్యదర్శి షాజహాన్ మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో సుమారు 9పెట్రోలు బంకులు ఉన్నాయని, అయితే పెట్రోలు బంకుల్లో కనీసం తాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించలేదన్నారు. మరికొన్ని చోట్ల గాలిపంపు మిషన్లు కూడా లేవన్నారు. ఈ అంశాలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దయ్య, లింగన్న, అంజి, దస్తగిరి, లింగన్న, జాకీర్, మహబూబ్‌బాష, సంజీవ, వినోద్ పాల్గొన్నారు.

## రూరల్ తహశీల్దార్‌గా రామానుజన్‌నాయక్



**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు రూరల్ మండలంలో నూతనగా తహసీల్దార్‌గా బి.రామానుజన్‌నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎన్నికల్లో ప్రత్యేక దృష్టి సారించి సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

## చిరువ్యాపారులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మాబున్నీసా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** చిరు వ్యాపారులకు తాము అండగా నిలిచామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా అన్నారు. సోమవారం తన చాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని చిరువ్యాపారులు, గంపలపై వ్యాపారాలు చేస్తున్న వారికి మున్సిపల్ గేట్లను రద్దు చేయాలని జిల్లా చిరువ్యాపారులు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు జనవరి 31వ తేదీన జరిగిన మున్సిపల్ సమావేశంలో గేట్లను రద్దు చేయాలని సభలో కౌన్సిల్ సభ్యులు కోరిన మీదట కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మాణం చేస్తూ గేట్లను రద్దు చేసేందుకు ఆమోదం తెలిపారని ఆమె తెలిపారు. అయితే తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్‌కు సీఆర్ కాపీలను సమర్పించి గెజిట్‌లో పొందుపరచాల్సి ఉందన్నారు. గెజిట్ నోటీస్ విడుదల అయ్యాక గేట్ల వసూలు ఉండదని తెలిపారు. గేట్ల వసూలు విషయాన్ని రాజకీయం చేయరాదని ఎమ్మెల్యే అన్న వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదన్నారు. గతంలో గేట్ల వసూలు కొరకు టెండర్లు పాడిన వారు గేట్లను వసూలు చేస్తున్నారని అయితే గెజిట్‌లో గేట్లను రద్దు చేస్తూ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి గేట్ల రద్దు చేయబడతాయన్నారు. చిరు వ్యాపారులు ఆందోళన చెందరాదన్నారు. ఈసమావేశంలో చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్యనారాయణ రహీంలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి

### ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని యువతీయువకులలో దాగిఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికితీయడానికి ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఆడుదాం ఆంధ్ర అని, ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో ప్యాపిలికి చెందిన క్రీడాకారుడు కబడ్డీ విభాగం నందు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికకావడం గర్వంగా ఉందని ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్రాలో క్రీడా పోటీలో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీ నందు ప్యాపిలి 4వ సచివాలయం పరిధిలోని కబడ్డీ జట్టు జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికకావడంతో కబడ్డీ విజేత జట్టును మండల వైకాపా నాయకులు సోమవారం స్థానిక వైకాపా కార్యాలయం నందు క్రీడాకారులను శాలువాలతో సత్కరించి, అభినందించారు. అనంతరం జట్టుకు ప్రోత్సాహక బహుమతి రూ.15వేలను ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి అందజేశారు. ఈనెల 9వ తేదిన జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్యాపిలి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, వైయస్ఆర్‌సిపి మండల అధ్యక్షుడు బోరా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బషీర్, బోరెడ్డి టుట్టు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను సత్కరించిన మండల వైకాపా నాయకులు

### నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో

## రోడ్ సేఫ్టీపై అవగాహన ర్యాలీ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో ప్రేరణ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్ దగ్గర నుంచి ప్రధాన రహదారి వెంట ప్రజలకు తెలిసే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏఎస్ఐ హుసేన్ బాష మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ట్రాఫిక్ పోలీసులను గౌరవిస్తూ, రోడ్డును దాటే సమయంలో బైక్ క్రాసింగ్ ఉన్న చోటనే దాటాలని ప్రజలు ఎప్పుడూ రోడ్డుకు ఒక వైపునుండి నడుస్తూ లైట్ రంగులను గమనించాలన్నారు. ఎర్ర లైట్ వేసి ఉంటే ఆగాలని, ఆకుపచ్చ లైట్ వేసి ఉంటే ముందుకు వెళ్లాలని, బైకుపైన ప్రయాణం చేసే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు జగన్‌నాథ్, మాధవరావు, కానిస్టేబుల్ రవీంద్రుడు, ప్రేరణ యూత్ అసోసియేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ వారు నూలు నాగేశ్వరావు, వీరబ్రహ్మం, పురుషోత్తం గౌడ్ మరియు కేంద్ర ప్రభుత్వ వాలంటీర్లు సురేష్‌కుమార్, రవికిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



నోటీసులు అందజేస్తున్న ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి

**కౌతాళం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు టీడీపీ పార్టీ గ్రామ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి వెళ్తే తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం మండలంలోని గ్రామ సర్పంచులకు నోటీసులు జారీ చేస్తూ సహకరించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో గోతులదొడ్డి సర్పంచ్ లక్కే గోవిందు, పొదలకుంట సర్పంచ్ రంగస్వామి, తిప్పలదొడ్డి సర్పంచ్ మల్లయ్య పాల్గొన్నారు. అధికార పార్టీ సర్పంచ్‌లకు నిధులను అందించడం లేదన్నారు. ప్రభుత్వం సొంత అవసరాలకు వినియోగించుకొని సర్పంచులను రోడ్డు మీద నెట్టేసిందన్నారు. రాష్ట్రంలో ఏ సర్పంచ్ కూడా సంతోషంగా లేరని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని చెబుతూ ఎస్ఐ కోరిక మేరకు నోటీసులను వారు అందుకున్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** జిల్లాలో కరువు సహాయ చర్యలు చేపట్టాలని, పంట నష్టపరిహారం రైతుల ఖాతాలకు తక్షణమే జమ చేయాలని సీపీఐ నగర సహాయ కార్యదర్శి రసూల్, దంబోళం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023లో తీవ్ర కరువు పరిస్థితుల వల్ల రైతులు వేసిన పంటలు చేతికి అందలేదన్నారు. వెంటనే రైతులను ఆదుకోవాలన్నారు. ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. వలసలను నివారించాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీరాములుగౌడ్, ఖాజా, ముని, ఏఐవైఎఫ్ నాయకులు బీసన్న, బాబయ్య, చంటి, ఏపీరైతుసంఘం నాయకులు సురేంద్ర యాదవ్, వీరయ్య, పెద్దటేకూరు పుల్లన్న, కుమార్ పాల్గొన్నారు.




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

## రైతులకు వెంటనే కరువు నిధులు విడుదల చేయాలి

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కోడుమూరు పట్టణంలో సిపిఐ పార్టీ, ఏపీ రైతు సంఘం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను కలుపుకొని ,స్థానిక పాత బస్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి రాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.శేష్ కుమార్ లు మాట్లాడుతూ, ,రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించిందని, ఈ రాష్ట్రంలో రైతులు పంటలు చేతికి రాక ,అప్పుల బాధలు తీర్చలేక ,అనేక కష్టాలు పడుతుంటే, రైతుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కనికరం చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి రైతుల కోసమే మా ప్రభుత్వం పనిచేస్తుందని ,రైతులకు ఎటువంటి కష్టం లేకుండా వారికి అండగా ఎల్లవేళలా ఉంటామని వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చి అధికారం దిగే ,సమయమైనా కూడా రైతులను చిన్న చూపు చూస్తుందని వారు తెలిపారు.ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రైతాంగానికి పంటలు చేతికి రావడం లేదని ,పెట్టుబడులు పెట్టలేక ,అప్పుల బాధలు తీర్చలేక ,అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ,వ్యవసాయ కూలీలు కర్నూలు జిల్లాలో పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని వారు తెలిపారు .గ్రామాలలో కూలీలు ఎవరు కూడా ఉండడం లేదని పిల్లాపాపలతో ఇతర ప్రాంతాలకు వెళ్లి గ్రామ గ్రామాలు ఖాళీలు అవుతున్నాయని వారు తెలిపారు .తక్షణమే రైతులకు కరువు భత్యం ,నష్టపరిహారం అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బి. మునిస్వామి, తిమ్మప్ప ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మధు ,రైతు సంఘం నాయకులు సుంకన్న, రమేషు, చిన్న రాముడు, శివుడు,చిన్న,కల్లపరి,నాగేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలపై నిర్లక్ష్యం తగదు

## – సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ

**ఆదోని, మేజర్‌న్యూస్ :** స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలను గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో వచ్చిన అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఏట్టి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. 1. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన హనుమంతుకు సంబంధించిన సర్వే నెం.9ఎలో 2.22 ఎకరాల భూమి,సర్వే నెం. 85ఎలో 1.37 ఎకరాల భూమి పెద్దల నుండి సంక్రమించింది. సదరు భూమిని ఆక్రమణ చేసి దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. విచారణచేసి న్యాయం చేయాలన్నారు. పట్టణంలోని కల్లుబావి పంచాయతీకి చెందిన సురేష్ భూమి సర్వే నెం. 262లో ఎకరాల 46సెంట్ల భూమి ఉన్నట్లు తెలిపారు. భూమి ఆన్‌లైన్‌లో 95సెంట్లు మాత్రమే చూపిస్తుందని, మిగిలిన వారి భూమి వేరేవారిపై నమోదైందని బాధితుడు పేర్కొన్నారు. విచారణ చేసి తమభూమిని తమకు ఇప్పించాలని వేడుకున్నాడు. బైచిగేరి గ్రామానికి చెందిన శేకమ్మ సర్వే నెం. 167 సిసి 1.22 ఎకరాల భూమిని


అర్జీలను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి

ఉందన్నారు. 8 సంవత్సరాల క్రితం ఎకరా భూమి అమ్మడం జరిగిందన్నారు. 22సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని అర్జీసమర్పించారు. 40సంవత్సరాలుగా ఆదోని – కల్లుబావిలో నివాసం ఉంటున్న తమకు ఇంటి స్థలాలకు పొజిషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని బాలరాజు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి గోవింద్ సింగ్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సత్యవతి, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, ఆర్టీఓ శివారెడ్డి, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, డిఎల్‌పిఓ శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ లక్ష్మీ నారాయణ, ఎస్సీ వెల్ఫేర్ సుధాకర్, ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ చేతన్ ప్రియా, ఉప తహశీల్దార్ వలిబాషా, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ


మండల కన్వీనర్ మారయ్య కు సన్మానం చేస్తున్న దృశ్యం

**చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరిలో వైఎస్సార్ నాలుగో విడత ఆసరా చెక్కులను 464 స్వయం సహాయక సంఘాలకు, మూడు కోట్ల రూపాయల చెక్కును ఆయా అక్క చెల్లెమ్మల ఖాతాలోకి జమచేసినట్లు మండల కన్వీనర్ మారయ్య, ఎంపిపి హేమలత, ఎంపిడిఓ బరేన్ సాహెబ్ లు తెలిపారు. సోమవారం చిప్పగిరిలో వారు మాట్లాడుతూ కరోన కష్టాల సమయంలో కూడా అక్కచెల్లెమ్మలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించారని వైఎస్సార్ చేయూత,అమ్మ ఒడి లాంటి సంక్షేమ పథకాలతో కుటుంబాలకు అండగా జగనన్న ఉన్నారని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ నారాయణ,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ



**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కోడుమూరు మండల పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై బాల నరసింహులు హెచ్చరించారు. కోడుమూరు ఎస్ఐ ఎపి శ్రీనివాసులు నాగలాపురం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లగా కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ నుండి ఎస్ఐ బాల నరసింహులు కోడుమూరుకు బదిలీ అయ్యారు. ఎస్ఐ గా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రాబోయేది ఎన్నికల సమయమని కాబట్టి గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలన్నారు. మట్కా, పేకాట, గుట్కా, వంటి అసాంఘిక కార్యక్రమాలు చేపడితే తాట తీస్తామని ఎస్సై హెచ్చరించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించరాదని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కోడుమూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిఐ మన్సురుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించండి


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** స్పందనలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో డ్రైనేజీ కాలువలు, రోడ్లు వేయాలని అధికంగా ప్రజలు అర్జీలు ఇస్తున్నారన్నారు. ప్రజల అర్జీలకు తగిన సమయంలో పరిష్కారం చూపాలన్నారు. కాలనీల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శశిలత, ఎంహెచ్ఓ విశ్వేశ్వరరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, ఆర్ఐ మన్సూర్‌బాష, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యతను పెంపొందించాలి : జిల్లా కలెక్టర్

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో నైపుణ్యతను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. దక్షిణ భారత జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రతిభ కనపరచిన విద్యార్థినిని సోమవారం ఆయన అభినందించారు. దక్షిణ భారత జాతీయస్థాయి సైన్స్‌ఫేర్ 2024 విజయవాడలో నిర్వహించారు. ఇందులో కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, తెలంగాణ, ఆంధ్ర వివిధ రాష్ట్రాల విద్యార్థులచే 210 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇందులో నంద్యాల జిల్లానుండి మూడు ప్రాజెక్టులు పాల్గొన్నాయి. వీటిలో రెండు ఉత్తమ ప్రాజెక్టులుగా ఎన్నికయ్యాయి. విద్యార్థుల కేటగిరిలో ఒకటి, ఉపాధ్యాయ కేటగిరిలో మరొకటి ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిభ కనపరచిన విద్యార్థినిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో


విద్యార్థిని ప్రశంసిస్తున్న జిల్లా కలెక్టర్

జిల్లా విద్యాధికారి కె.సుధాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి సుందర్‌రావు, సైన్స్ కో ఆర్డినేటర్లు సుబ్బారెడ్డి, నాగేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం పంపిణీ


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని గుత్తి ఎర్రగుడి సచివాలయంలో ఇటీవల ఏడుమంది మరణించడంతో వారి కుంటుంబ సభ్యులకు సోమవారం వైఎస్సార్‌బీమా కింద ఆర్థిక సహాయం అంజేశారు. జడ్పీటీసీ పులికొండనాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్, సర్పంచులు కమాల్‌బాష, లక్ష్మి కుటుంబ సభ్యులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివ, గీత, వెల్ఫేర్ అసిస్టెంట్ సూర్యతేజ, మాజీ జడ్పీటీసీ నారాయణనాయక్, వైసీపీ నాయకులు గోవిందు, గంగాధర్, కొట్టాల సయ్యద్‌హుసేన్‌బాష పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో చిన్నారుల బాల్యం పదిలం


విద్యార్థిని ప్రశంసిస్తున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి):** నులిపురుగుల నివారణకు చిన్నారులు ఇచ్చే ఒక ఆల్బెండజోల్ మాత్ర వారి బాల్యాన్ని పదిలంగా ఉంచుతోందని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నులిపురుగుల మాత్రలను అందజేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. మొత్తం 6,08,249మంది చిన్నారులు, విద్యార్థులకు ఈ మాత్రలు అందజేయాలన్నారు. విద్యార్థులు భోజనం చేసే ముందు చేతులను పరిశుభ్రం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి అవగాహ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, డీఎంహెచ్‌వో రామగిడ్డయ్య, ఆర్‌బీఎస్‌కే కో–ఆర్డినేటర్ డాక్టర్ హేమలత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్, ఎంపీడీవోలు బాధ్యతలు స్వీకరణ


తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పర్మిల

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి తుగ్గలి మండలానికి ప్రభుత్వం తహసీల్దార్, ఎంపీడీవోలను నియమించడంతో సోమవారం వారు బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం తహసీల్దార్ పర్మిలను, సత్యసాయి జిల్లా తాడిమర్రి ఎంపీడీవో విజయలక్ష్మిలను తుగ్గలికి నియమించారు. దీంతో వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పర్మిల మాట్లాడుత త్వరలో ఎన్నికలు జరుగుతున్నందన అన్ని రాజకీయ పార్టీల ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆమెకు కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రజలు తమ సమస్యలను సచివాలయాల్లో తెలియజేయాలని ఆమె తెలిపారు. అక్కడ పరిష్కరించకపోతే తహసీల్దార్ కార్యాలయంలో తమ సమస్యలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

### మరుగుదొడ్ల స్థలాన్ని ఆక్రమిస్తున్నారు

## కాంపౌండ్ వాల్‌ను నిర్మించండి

★ బీసీ కాలనీకి చెందిన మహిళలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** మరుగుదొడ్ల స్థలాన్ని ఆక్రమిస్తున్నారు..వెంటనే కాంపౌండ్ వాల్‌ను నిర్మించాలని స్థానిక బీసీ కాలనీకి చెందిన మహిళలు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు.అంతకు ముందు స్థలంలో దాదాపు 50 మంది మహిళలు వచ్చి మరుగుదొడ్ల స్థలం ఆక్రమణకు గురవుతుందన్నారు.దాదాపు ఒక ఎకరా దాక మరుగుదొడ్ల స్థలం ఉందని ఆస్థలాన్ని ఆక్రమించుకుని అధికారులతో పట్టాలు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని మహిళలు కోనేరు రాములమ్మ,నారాయణమ్మ,నాగమ్మ,పార్వతిలు విలేకరులకు తెలిపారు.మహిళలంత కలిసి కార్యాలయానికి చేరుకుని


తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేస్తున్న మహిళలు

కార్యాలయం ముందు ప్లాస్టిక్ చెంబుతో బైఠాయించి ఆందోళన చేశారు.ముందు కాంపౌండ్ నిర్మించి స్థలంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.కాలనీలో అంత పేదవాళ్ళు ఉండేదని స్వంతంగా మరుగుదొడ్లు నిరించుకోవడానికి ఆశక్తిలేదు..కాలని ఇరుకు స్థలం కావడంతో వీలు పడదన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి ఉన్న మరుగుదొడ్లను తీసివేశారని స్థలం ఆక్రమణకు గురి కాకుండా కంపౌండ్ వాల్‌ను నిర్మించి తరవాత మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు.లేదంటే ఆందోళన కార్యాక్రమం మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు.

సూర్య



# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు..

**– జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** స్పందన అర్జీలను పరిష్కరించడంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను కలెక్టర్ జి.సృజన జేసీ నారపురెడ్డి మౌర్యతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుడు ఇచ్చిన వినతిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఒకవేళ పరిష్కరించలేని అర్జీ అయితే అర్జీదారుడికి అర్థమయ్యే రీతిలో వివరించడంతోపాటు ఎందుకు పరిష్కరించలేమో అందుకు తగిన కారణాలను వారికి వివరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బదిలీపై వచ్చిన పలువురు తహసీల్దార్లు జిల్లా కలెక్టర్, జేసీకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ జి.సృజన

## ముత్తలూరు ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో క్షుద్ర పూజల కలకలం

**భయాందోళన చెందుతున్న విద్యార్థులు, రైతులు కూలీలు**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రుద్రవరం మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలోని ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో క్షుద్ర పూజలు గుర్తుతెలియని వ్యక్తులు నిర్వహించడంతో విద్యార్థులు ,రైతులు, గ్రామస్తులు, కూలీలు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తులు వివరాల మేరకు గత కొన్ని మాసాల నుంచి ఈ ప్రాంతంలో అప్పుడప్పుడుక్షుద్ర పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికీ నాలుగు సార్లు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. క్షుద్ర పూజలు నిర్వహించే చోట పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, బొమ్మ, బొమ్మపై ఇనుప శిలలు గుచ్చి, ముగ్గులు వేశారని గ్రామస్తులు తెలిపారు. బొమ్మపై ఇనుప శిలలు గుచ్చడం చూస్తే ఎవరికో చేతబడులు చేశారని, లేదా గుప్తనిధుల కోసం పూజలు చేశారా అనే అనుమానంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో క్షుద్ర పూజలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నాకు అవకాశమిస్తే యువత భవిష్యత్తు మారుస్తా: టీజీ భరత్



మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు యువత భవిష్యత్తును బాగు చేసేందుకు తాను కంకణం కట్టుకున్నానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలతోపాటు బిర్లా కాంపౌండ్‌లోని విజేత స్టడీ సెంటర్‌లో విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎలాంటి నిర్‌నయాలు తీసుకుంటే భవిష్యత్తు ఉంటుందన్న విషయాలపై చర్చించారు. చంద్రబాబు దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాల వల్ల ఇప్పుడు హైదరాబాద్ ముఖచిత్రం మారిపోయిందన్నారు. రాష్ట్రంలో ఐటీ కంపెనీలు లేకపోవడం వల్ల చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చంద్రబాబు సీఎగా ఉంటే ఆయన విజన్‌తో మన రాష్ట్రంలో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసేలా అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఇక కర్నూలులో పరిశ్రమలు తీసకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. కర్నూలులో తనను గెలిపిస్తే జిల్లా మొత్తం బాగుపడేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు మినరల్ వాటర్ ఉచితంగా అందించి దేశంలోనే తాము గుర్తింపు పొందామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత సోమిశెట్టి నవీన్, జనసేన ఇన్‌చార్జి అర్షద్, పవన్, రబ్బాని, అనిత, శ్రీనివాసరెడ్డి, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, విజయ్, మోహన్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే భూమా వర్గంపై వేటు

**-గోస్పాడు మండల కన్వీనర్‌గా తులసి రెడ్డి**
**-ప్రధాన కార్యదర్శిగా పల్లె విశ్వనాథ్ రెడ్డి -క్లస్టర్ ఇన్చార్జిగా శ్రీనివాస్ యాదవ్**



గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి

**నంద్యాల,మేజర్ న్యూస్ బ్యూరో:** నంద్యాల టిడిపి ఇంచార్జ్ ఫరూక్ భూమావర్గం పై రాజకీయ వేటు వేశారు. భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల ఇన్చార్జిగా ఉన్నప్పుడు గోస్పాడు మండల కన్వీనర్‌గా, క్లస్టర్ ఇంచార్జిగా చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు. టిడిపి అధిష్టానం నంద్యాల ఇన్చార్జిగా ఫరూక్‌ను నియమించిన విషయం పాఠకులకు విదితమే. ఫరూక్ ఆధ్వర్యంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు భూమా వర్గం దూరంగా ఉంటూ వస్తుంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో గోస్పాడు మండలంపై ఫరూక్ తో పాటు ఆయన తనయుడు ఫిరోజ్ ప్రత్యేక దృష్టి సాధించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గోస్పాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఇంఛార్జి ఉన్న సమయంలో నియమించిన తెలుగుదేశం ప్రతినిధులు ఫరూక్ కార్యక్రమాలకు దూరంగా ఉండడంతో పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా వేగంగా పావులను కలుపుతున్నారు. అందులో భాగంగా భూమా హయాంలో పార్టీ పదవుల్లో ఉండి తనతో కలిసి రాని వారిని తొలగించే ప్రక్రియను మొదలుపెట్టారు. గోస్పాడు మండల కన్వీనర్ గా ఉన్న చంద్రశేఖర్ రెడ్డిని తొలగించి ఆయన స్థానంలో మండల పరిధిలోని తేలపురి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు తులసీశ్వరరెడ్డిని మండల కన్వీనర్‌గా నియమించారు. ప్రధాన కార్యదర్శిగా గోస్పాడు మండల కేంద్రానికి చెందిన పల్లె విశ్వనాథరెడ్డిని, క్లస్టర్ ఇన్చార్జిగా శ్రీనివాస్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర కార్యాలయానికి పంపించారు. ఒకటి రెండు రోజుల్లో పార్టీ టిడిపి అధిష్టానం అధికారిక నియామకం జరుగుతుందని ఫరూక్ వర్గం తెలిపింది.

## మహానందీశుని సన్నిధిలో ప్రముఖ సినీ గేయ రచయిత

**మహానంది, మేజర్‌న్యూస్‌:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు పూజలు నిర్వహించారు. సోమవారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఏఈఓ ఎర్రమల మధు, వేదపండితులు రవి శంకర అవధానిలు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చణ పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానందీశ్వరునిపై త్వరలో గేయ రచనలు చేస్తానని తెలిపారు. మహానంది క్షేత్రం చాలా మహిమగల క్షేత్రమని ఇక్కడ జల సంపద మహా అద్భుతమని పేర్కొన్నారు.



## అర్జీల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** స్పందన సమస్యల వేగవంత పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందనలో అర్జీదారుల నుంచి కలెక్టర్ విజ్ఞప్తులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం.. స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

**పిల్లలందరిచే ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను మింగించండి :** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, విద్యా సంస్థల్లో చదువుతున్న 1–19 సంవత్సరాల లోపు పిల్లలందరిచే ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను నమిలి మింగించేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని పురస్కరించుకుని జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో నులిపురుగుల నియంత్రణ గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. నులిపురుగుల కారణంగా విద్యార్థులు రక్తహీనతకు గురయ్యే ప్రమాదాన్ని నివారించేందుకు 1–19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ట్యాబ్లెట్లు ఇవ్వాలన్నారు. జిల్లాలో 4,11,270 పిల్లలు ఉన్నట్లు గుర్తించారని ఈనెల 9వ తేదీన ఆల్‌బెండజోల్–400మి.గ్రా మాత్రలను మధ్యాహ్నం భోజనం తరువాత నమిలి మింగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, జిల్లా ప్రోగ్రాం అధికారులు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డాక్టర్ శారద, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, రాష్ట్రీయ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు ఓటమి తప్పదు

**– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** 2024 ఎన్నికల్లో సీఎం జగన్‌కు ఓటమి తప్పదని తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్, కర్నూలు నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్ తో కలిసి ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత సీఎం జగన్ రాష్ట్రంలో అరాచక పాలన సాగించాడన్నారు. ఆయన మంత్రివర్గంలోని మంత్రులు దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. జగన్ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణుడు, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు హనుమంతరావుచౌదరి, ప్రొఫెసర్ విభాగం కన్వీనర్ భరత్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆర్డీవో శేషిరెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :**

కర్నూలు ఆర్డీవోగా శేషిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జి.సృజనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.



పూలబొకే అందజేస్తున్న దృశ్యం

# నంద్యాల డిఎస్పీగా రవీంద్రనాథ్‌రెడ్డి





ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల టౌన్ డిఎస్పీగా రవీంద్రనాథ్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సత్యసాయి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న రవీంద్రనాథ్‌రెడ్డి పదోన్నతిపై నంద్యాల టౌన్ డిఎస్పీగా వచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల సమన్వయంతో నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

**నంద్యాల తహశీల్దార్‌గా చంద్రశేఖర్‌రెడ్డి :** నంద్యాల తహశీల్దార్‌గా చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నంద్యాల తహశీల్దార్‌గా ఉన్న శ్రీనివాసులును ముద్దనూరు పట్టణానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో చంద్రశేఖర్‌రెడ్డిని నియమించారు. ఈమేరకు తహశీల్దార్‌ను పలువురు అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.